www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 25 | సంచిక - 455 | హైదరాబాద్ | ఆదివారం | తేదీ: 28.09.2025 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com



కాళరాత్రి దేవి

## ఫోర్స్ చేసి ఒప్పించాడు



2లో..

## ఇయ్యాల వెన్న ముద్దల బతుకమ్మ

ఎనిమిదవ రోజున వెన్న ముద్దల బతుకమ్మ. నువ్వులు, వెన్న, నెయ్యి, బెల్లాన్ని నైవేద్యంగా పెడతారు. గునుగు పూలు, తంగేడు పూలు, చామంతి పూలు, గులాబీ పూలతో బతుకమ్మను పేర్చి అలంకరిస్తారు.





బతుకమ్మ శుభాకాంక్షలు

- సిటీ టైమ్స్ ఎడిటర్

# పోటెత్తిన మూసీ

- హైదరాబాద్ అతలాకుతలం
- మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయం
- ఎంజీబీఎస్‌లోకి వరద నీరు
- బస్టాండ్‌ను మూసేసిన అధికారులు
- దాదాపు ఐదేళ్ల తర్వాత మూసీకి భారీగా వరద
- హై అలర్ట్ ప్రకటించిన అధికారులు
- 60 ఏళ్ల తర్వాత ఉస్మాన్‌సాగర్‌కు భారీ వరద

2లో..

హైదరాబాద్, సిటీ టైమ్స్

వరుసగా వర్షా లు, వరదలతో జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో పరివాహక ప్రాంతాల్లో నీటి వరద ఉద్ధృతి ఎక్కువగా ఉంది. అంతేకాకుండా తీర ప్రాంతంలో ఉన్న ఇళ్లు, ఆలయాలతో పాటు ఎంజీబీఎస్ బస్ స్టాండ్ ను వరద ముంచెత్తింది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు.





## గుజరాత్ మోడల్.. ఇంకేదో కాదు

# తెలంగాణ మోడల్

- మనమంతా కలిసి తెలంగాణను దేశానికే మోడల్‌గా చేద్దాం
- రాష్ట్ర పునర్ నిర్మాణంలోభాగస్వాములవ్వాలి
- మీపైనే రాష్ట్ర భవిష్యత్తు ఉంది
- సీఎం రేవంత్ రెడ్డి కామెంట్
- గ్రూప్1 ఉద్యోగులకు నియామకపత్రాలందజేత
- ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలి
- 562 మందికి అపాయింట్మెంట్ లెటర్లు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలి

7లో..

హైదరాబాద్, సిటీ టైమ్స్

కొత్తగా గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. "తెలంగాణ భవిష్యత్ నిర్మాణ బాధ్యత మీ చేతుల్లో ఉంది. ఒక బాధ్యతతో వ్యవహరించండి. మనమంతా కలిసి తెలంగాణను దేశానికి ఒక మోడల్‌గా నిలబెడదాం" అని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ప్రజా పాలన - కొలువుల పండుగలో భాగంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన Group-1 లో ఎంపికైన 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జడ్పీ రిజర్వేషన్లు ఖరారు

### జీవో విడుదల చేసిన ప్రభుత్వం

- కుల గణన సమాచారం ఆధారంగా రిజర్వేషన్లు
- ఎస్టీలకు ములుగు, వరంగల్, ఖమ్మం, నల్గొండ
- ఎస్సీలకు హన్మకొండ, జనగామ, రంగారెడ్డి సహా ఆరు జిల్లాలు
- బీసీలకు సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్‌తో సహా 13 జిల్లాలు రిజర్వ్

2లో..




## పోటీ చేయకుండా పారిపోతాడేమో

- రేవంత్ రెడ్డి కొడంగల్ పోటీపై కేటీఆర్ కామెంట్

7లో..

- రేవంత్‌పై కొడంగల్ ప్రజలకు కోపం ఉంది



## హైదరాబాద్ సీపీగా సజ్జనార్

- 23 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్
- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్
- ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి
- ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్
- ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ

7లో..



హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది.

## బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంటే

# జీవో ఎట్ల తెస్తరు?

- బీసీ రిజర్వేషన్ల జీవోపై పిటిషన్
- కీలక కామెంట్లు చేసిన హైకోర్టు న్యాయమూర్తి
- బిల్లు పెండింగ్ ఏ స్టేజీలో ఉంది?
- రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలి కదా
- పంచాయతీ ఎన్నికల కోసం హడావుడి వద్దు

7లో..

హైదరాబాద్, సిటీ టైమ్స్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ అభినందన్ కుమార్ శావిలి, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.... పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు? అని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్ ఏ స్టేజ్‌లో ఉందని ఏజీనీ అడిగింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలి అనే నిబంధన ఉంది కదా అని గుర్తు చేసింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హడావుడిగా.. బీసీ రిజర్వేషన్లపై జీవో విడుదల చేయడం ఎందుకని అడిగింది. అవసరమైతే మరో 3 నెలల సమయం పడుతుందని మెమో వేయొచ్చు కదా అంటూ కీలక వ్యాఖ్యలు చేసింది.



## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై ఎంక్వైరీ షెడ్యూల్ రిలీజ్

- రేపటి నుంచి విచారణ ప్రారంభం
- 11 గంటలరే ప్రకాశ్ గౌడ్.. 12 గంటలకు కాలే యాదయ్య
- మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

7లో..

## అరబిందో ఫ్యాక్టరీని కాలబెడతా

- మీకు ఒక్కరోజే గడువు
- కాలుష్య నియంత్ర మండలికి వార్నింగ్
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



2లో..

## విజయ్ ర్యాలీలో

# 30 మందికి పైగా మృతి

- స్పందించిన సీఎం స్టాలిన్
- తమిళనాడులోని కరూర్‌లో ఘటన
- టీవీకే (టీం విజయ్ కజగం) ర్యాలీలో పెద్ద సంఖ్యలో జనం
- ర్యాలీలో తొక్కిసలాట ఘటన

2లో..

చెన్నై, సిటీ టైమ్స్

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన టీవీకే (టీం విజయ్ కజగం) ర్యాలీలో పెద్ద సంఖ్యలో జనం గుమిగూడడంతో గందరగోళం చెలరేగింది. ర్యాలీలో తొక్కిసలాట జరిగి, అనేక మంది కార్యకర్తలు స్పృహ కోల్పోయారు. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.





## విజయ్ ర్యాలీలో 30 మందికి పైగా మృతి

చెన్నై, సిటీ టైమ్స్

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన టీవీకే (టీం విజయ్ కజగం) ర్యాలీలో పెద్ద సంఖ్యలో జనం గుమిగూడడంతో గందరగోళం చెలరేగింది. ర్యాలీలో తొక్కిసలాట జరిగి, అనేక మంది కార్యకర్తలు స్పృహ కోల్పోయారు. వారిని వెంటనే అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అనేక మంది పిల్లలు కూడా స్పృహ కోల్పోయి గాయపడ్డారు. ఈ తొక్కిసలాటలో ఇప్పటికే 30 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. పదుల సంఖ్యలో కార్యకర్తలకు గాయాలు అయినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఈ సంఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. దర్యాప్తునకు ఆదేశించారు. కరూర్‌లో విజయ్ ప్రసంగిస్తుండగా ఈ సంఘటన జరిగింది. టీవీకే చీఫ్ విజయ్ ఆయన ప్రసంగాన్ని అడ్డుకుని కార్యకర్తలకు నీటి సీసాలు అందజేశారు. అంబులెన్స్‌కు దారి ఇవ్వమని ఆయన జనాన్ని కోరారు. ఇంతలో, ర్యాలీలో 9 ఏళ్ల బాలిక కనిపించకుండా పోయింది. ఆమెను గుర్తించడంలో విజయ్ కార్యకర్తల సహాయం కోరాడు. జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు సమాచారం. బాలికను, స్పృహతప్పి పడిపోయిన వారిని రక్షించడానికి పోలీసులు, ర్యాలీ నిర్వాహకులు వెంటనే చర్యలు తీసుకున్నారు. ర్యాలీ స్థలంలో ఉన్న ప్రజలలో భయాందోళనలు చెలరేగాయి.

# ఫోర్స్ చేసి ఒప్పించాడు

- నీకు వేరే మార్గం లేదని అన్నాడు
- ఇక నీకు ఆత్మహత్య చేసుకోవడమే దిక్కన్నాడు
- ఎలాగో నాతో వచ్చేశావు.. పెండ్లి చేసుకుందామన్నాడు
- బయటికెళ్తే తలెత్తుకోలేవు అన్నాడు

హైదరాబాద్, సిటీ టైమ్స్





తెలుగు రాష్ట్రాల్లో గతంలో పెద్ద చర్చకు కారణమైన లేడీ అఘోరీ అలియాస్ అల్లూరి శ్రీనివాస్ అంశం మళ్లీ వార్తల్లోకి వచ్చింది. వివిధ వివాదాలు, కోర్టు కేసుల కారణంగా కొంతకాలం జైలు శిక్ష అనుభవించిన అనంతరం మళ్లీ మీడియా దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా ఆయన వ్యక్తిగత జీవితానికి చెందిన విషయాలు మళ్లీ హాట్ టాపిక్‌గా మారాయి. అల్లూరి శ్రీనివాస్ కొద్ది సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి వర్షిణిని రహస్యంగా వివాహం చేసుకున్న సంగతి అప్పట్లో పెద్ద సంచలనంగా మారింది.

మధ్యప్రదేశ్‌లోని ఓ చిన్న ఆలయంలో ఈ వివాహం జరగగా.. పెళ్లి సమయంలో తాళికట్టడం, దండలు మార్చుకోవడం, తలంబ్రాలు వేసుకోవడం, ఏడడుగులు వేయడం వంటి సంప్రదాయ పద్ధతులు పాటించిన దృశ్యాలు అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. తాజాగా వర్షిణి ఒక ఇంటర్వ్యూలో ఈ వివాహంపై ఆశ్చర్యకరమైన వ్యాఖ్యలు చేసింది. తాను స్వచ్ఛందంగా వివాహం చేసుకోలేదని, శ్రీనివాస్ ఒత్తిడితోనే ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. "మొదట నేను పెళ్లి విషయాన్ని ఎప్పుడూ ప్రస్తావించలేదు.

కానీ, ఆయన 'నాతో పెళ్లి చేసుకుంటే నీ జీవితం బాగుంటుంది, వెనక్కి వెళ్లిపోతే నీకు తలెత్తుకోలేని పరిస్థితి వస్తుంది, చివరకు ఆత్మహత్యే నీకు మార్గం అవుతుంది' అని బెదిరించి ఒప్పించాడు. నాకు కొంత ఇష్టం ఉన్నా, చాలా వరకు బలవంతంగానే పెళ్లి జరిగింది. భార్యగా ఉండాలని మాత్రమే చెప్పాడు కానీ నన్ను అఘోరీ మారుస్తానని మాత్రం ఎప్పుడూ చెప్పలేదు" అని వర్షిణి తెలిపింది. శ్రీనివాస్ పూజల పేరుతో ఇంటికి వచ్చి మద్యం, సిగరెట్లు తాగేవాడని, లక్షలు సంపాదిస్తావని మాయమాటలు చెప్పి.. బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని వెల్లడించింది. అతను అసలు అఘోరానే కాదని, ఒక్క మంత్రం కూడా తెలియదని వర్షిణి ఆరోపించింది. అతని వల్ల తన కెరీర్ దెబ్బతిందని చెబుతూ, మళ్లీ తన జోలికి వస్తే ఊరుకోనని, ఆడపిల్లల జీవితాలతో ఆడొద్దని శ్రీనివాస్‌కు గట్టి హెచ్చరిక జారీ చేసింది.

ఈ వ్యాఖ్యలు బయటకు రావడంతో అల్లూరి శ్రీనివాస్‌పై మళ్లీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో వర్షిణి వ్యాఖ్యలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. మహిళల రక్షణ, వారి నిర్ణయాల గౌరవం వంటి అంశాలపై కూడా వాదోపవాదాలు చెలరేగుతున్నాయి.

## జడ్పీ రిజర్వేషన్లు ఖరారు



హైదరబాద్, సిటీ టైమ్స్

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి పంచాయతీ రాజ్ శాఖ వేగంగా చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో.. జిల్లా పరిషత్‌ల అధ్యక్ష స్థానాల కోసం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ శనివారం నాడు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. తాజా కుల గణన సమాచారం ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఈ రిజర్వేషన్లు కేటాయించారు.

**జిల్లా పరిషత్ రిజర్వేషన్ల కేటాయింపు..**

**రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాలకు కేటాయించిన జిల్లా పరిషత్ (జడ్పీ) అధ్యక్ష స్థానాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.**

**ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వ్ అయిన జిల్లాలు ములుగు, ఖమ్మం, వరంగల్, నల్గొండ. ఎస్సీ సామాజిక వర్గానికి.. హన్మకొండ, జనగామ, జోగులాంబ గద్వాల, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి.**

**బీసీ సామాజిక వర్గానికి.. సిద్దిపేట, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, సూర్యాపేట, నాగర్ కర్నూల్, మంచిర్యాల, వికారాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి.**

**ఇక జనరల్ కేటగిరీ కింద.. పెద్దపల్లి, జగిత్యాల, నారాయణ పేట, కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం.**

**రిజర్వేషన్ల వెనుక కారణం..**

ఈ రిజర్వేషన్ల కేటాయింపులో ప్రభుత్వం సరికొత్త కుల గణన వివరాలను ప్రామాణికంగా తీసుకోవడం గమనార్హం. గతంలో లేని విధంగా బీసీ వర్గాలకు ఎక్కువ సంఖ్యలో అధ్యక్ష స్థానాలు కేటాయించడం, ఇటీవల ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ప్రకటించిన 42 శాతం బీసీ కోటా నిర్ణయానికి బలాన్ని చేకూర్చేలా ఉంది. సామాజిక న్యాయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ స్థానాలను కేటాయించినట్లు అధికారులు తెలియజేశారు. జడ్పీ అధ్యక్ష పదవులు ఆయా జిల్లాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయి. ప్రభుత్వం తాజాగా జీవో విడుదల చేయడంతో.. రాష్ట్రంలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయనే సంకేతం రాజకీయ పార్టీల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రక్రియ పూర్తయితేనే.. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం మరియు మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం ఎన్నికల ప్రక్రియ కూడా వేగవంతమవుతుంది. పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అధికారుల నియామకం, పోలింగ్ కేంద్రాల ఖరారు వంటి అంశాలపై దృష్టి సారించింది. ఈ రిజర్వేషన్ల ప్రకటనతో ఆయా జిల్లాల్లో రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఉంది.

# పోటెత్తిన మూసీ







హైదరాబాద్, సిటీ టైమ్స్

వరుసగా వర్షాలు, వరదలతో జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీకి వరద నీటి ప్రవాహం భారీగా పెరిగింది. దీంతో పరివాహక ప్రాంతాల్లో నీటి వరద ఉద్ధృతి ఎక్కువగా ఉంది. అంతేకాకుండా తీర ప్రాంతంలో ఉన్న ఇళ్లు, ఆలయాలతో పాటు ఎంజీబీఎస్ బస్ స్టాండ్ ను వరద ముంచెత్తింది. దీంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. మూసీ వెంట లోతట్టు ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని... ముంపునకు గురయ్యే ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట పునరావాసం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

అర్ధరాత్రి ఇమ్లిబన్ సమీపంలో ఎంజీబీఎస్ బస్టాండ్ చుట్టూ నీళ్లు రావటంతో అక్కడున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు చేపట్టిన సహాయక చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సమీక్షించారు. ఎప్పటికప్పుడు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడి నుంచి బయటకు తీసుకువచ్చే ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి ఎంజీబీఎస్‌కు వచ్చే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించాలని అధికారులను ఆదేశించారు.

బతుకమ్మ, దసరా పండుగల వేళ వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఆర్టీసీ విభాగం తగిన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వరుసగా రెండో రోజు కూడా హైదరాబాద్‌లో భారీ వర్ష సూచన ఉండటంతో పోలీస్, ట్రాఫిక్ హైడ్రా, జీహెచ్ఎంసీ, విద్యుత్తు విభాగాలన్నీ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలో నీరు నిలిచే ప్రాంతాలు, మూసీ ప్రమాదకరంగా ప్రవహించే ప్రాంతాల్లో అధికారులు ప్రజలను హెచ్చరించేలా బోర్డులు పెట్టాలన్నారు. అటు వైపు వాహనాలు, ప్రజలు వెళ్లకుండా దారి మళ్లించాలని సూచించారు. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు చెబుతున్నారు. పురానాపుల్, చాదర్ ఘాట్, ముసారాంబాగ్, బాపూ ఘాట్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ వద్ద నిర్మిస్తున్న కొత్త వంతెన సామాగ్రి కొత్తకొట్టుకుపోయినట్లు తెలిసింది. పురానాపుల్ దగ్గర ఓ శివాలయంలో చిక్కుకుపోయిన పూజారి కుటుంబాన్ని సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు.

**ఆర్టీసీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...**

మరోవైపు మూసీ నదికి భారీ వరద నేపథ్యంలో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరటంతో టీజీఎస్ఆర్టీసీ ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టింది. ఎంజీబీఎస్ బస్ స్టేషన్ నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. ఇక వరంగల్, హన్మకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్లగొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూల్, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయి.

మూసీ వరదనీరు చేరిన నేపథ్యంలో ఎంజీబీఎస్‌కు ప్రయాణికులు ఎవరూ రావొద్దని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. ఎంబీజీఎస్ నుంచి నడిచే బస్సులను ఇతర ప్రాంతాల నుంచి తిప్పుతున్నామని... ఆయా మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొంది. వివరాలకు టీజీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 04069440000, 04023450033 సంప్రదించాలని సూచించింది. శుక్రవారం కురిసిన వర్షానికి మూసీ నదీ ఉప్పొంగింది. దీంతో ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ వరద ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీలోకి వరద పోటెత్తడంతో మహాత్మాగాంధీ బస్టాండ్ (ఎంజీబీఎస్)లోకి నీరు చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువును తలపిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు అక్కడే చిక్కుకుపోయారు. సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. 60 ఏళ్ల తర్వాత ఉస్మాన్ సాగర్‌కు భారీ వరద పోటెత్తిందని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి తెలిపారు. అందుకే 15 గేట్లు ఎత్తి మూసీలోకి వరద నీరు విడుదల చేసినట్టు స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో అత్యధిక వర్షాల కారణంగా నాలుగైదు గంటల్లోనే గండిపేటకు 16వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందితో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మూసీలోకి మూసీలోకి నీరు వదిలినట్టు వివరించారు. డ్యామ్ నిర్మాణం చేపట్టినప్పుడే ఎంత వరద వస్తే.. ఎంత నీటిని విడుదల చేయాలనే సాంకేతిక విషయాలు స్పష్టంగా పేర్కొన్నారని, వాటి ఆధారంగానే గండిపేట గేట్లు ఎత్తినట్టు పేర్కొన్నారు. గత 25 ఏళ్లలో శంకర్ పల్లి వంతెన వద్ద నీటి మట్టం 10 అడుగులు దాటలేదని, ఈసారి 16.5 అడుగులకు చేరడంతో వరద ఉద్ధృతిని అంచనా వేసి నీటిని విడుదల చేసినట్లు అశోక్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా వరద ఉద్ధృతితోపాటు వాతావరణ శాఖ డేటా ఆధారంగా ఎగువ ప్రాంతాల్లో పరిస్థితిని అంచనా వేసి సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నట్లు వివరించారు.





## అరబిందో ఫ్యాక్టరీని కాలబెడతా

- మహబూబ్‌నగర్ జిల్లా ముదిరెడ్డిపల్లి అరబిందో ఫ్యాక్టరీ
- కాలుష్య కారకాలు విడుదల చేస్తున్న పట్టించుకోవడం లేదు

హైదరాబాద్, సిటీ టైమ్స్

జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాలుష్య కారకాలను విడుదల చేస్తున్న అరబింద్ ఫార్మా యూనిట్ పై కాలుష్య నియంత్రణ మండలి ఒక రోజులో చర్యలు తీసుకోకపోతే యూనిట్‌ను తగలబెడతానని వార్నింగ్ ఇచ్చారు. గతంలో అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తినప్పటికీ బోర్డు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. "అరబిందోపై చర్యలు తీసుకునేందుకు పీసీబీకి ఒక్క రోజే గడువు ఇస్తున్నాను. స్పందించకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు నేను స్వయంగా అక్కడికి వెళ్లి పరిశ్రమను కాలబెడతాను" అంటూ ఓ వీడియోను విడుదల చేశారు. తన నియోజకవర్గంలో రైతులకు అన్యాయం జరిగితే సహించలేనని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. కాలుష్య బోర్డుకు ఫిర్యాదులు సమర్పించడానికి, మీడియాకు ప్రకటనలు చేయడానికి ఇంకా ఓపిక లేదని వ్యాఖ్యానించారు. 'నేను కాలుష్య బోర్డుకు ఒక రోజు సమయం ఇస్తున్నాను. ప్లాంట్ నుంచి (కలుషిత) నీరు ఎలా విడుదల అవుతుందనే దానికి సంబంధించిన వీడియోను నేను పంపుతాను. ఎలాంటి చర్యలు తీసుకోకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు ఫ్యాక్టరీకి చేరుకుని ఫ్యాక్టరీని తగులబెడతాను" అని అనిరుధ్ రెడ్డి తెలిపారు.



## రూ.4కోట్లకు పైగా ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసం

**ఒకే రోజు రెండు సైబర్ క్రైమ్ కేసులు నమోదు**

శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:

సైబరాబాద్ కమిషనరేట్ పరిధి సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం ఒకే రోజులో నకిలీ స్టాక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్న రెండు సైబర్ మోసం కేసులను నమోదు చేయడం జరిగిందని సైబర్ క్రైమ్ డిసిపి పేర్కొన్నారు. నకిలీ ట్రేడింగ్ అప్లికేషన్‌లను సృష్టించి పేరుగాంచిన ఫైనాన్స్ సంస్థల పేరును వినియోగించి మోసాలకు పాల్పడుతన్నారని గుర్తించామని, బాధితుల ఫిర్యాదు మేరకు రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని సుమారు రూ.4కోట్లకు పైగా మోసం చేసినట్లుగా తెలిసిందని తెలిపారు. స్టాక్ ట్రేడింగ్, బ్లాక్ డీల్స్ ,ఐపిఒ కేటాయింపుల ద్వారా బాధితులను భారీ మొత్తంలో డబ్బును బదిలీ చేయమని ప్రేరేపించారని తెలిపారు. మోసగాళ్ళు మొదట్లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బాధితులను సంప్రదించారని, బాధితులను అత్యంత చురుగ్గా కనిపించే వాట్సాప్ గ్రూపులకు చేర్చారని తెలిపారు. మొదటి కేసులో, బాధితుడు రూ.2.24 కోట్ల వరకు మోసపోయాడని, రెండవ కేసులో మరొక బాధితుడు మొత్తం రూ 1.91 కోట్లను బదిలీ చేశాడని, అందులో రూ.10.66 లక్షలు మాత్రమే మోసంలో భాగంగా ఒకసారి తిరిగి ఇవ్వబడ్డాయని తెలిపారు. ఈ రెండు కేసులు సైబరాబాద్‌లోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.



# జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు





## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు ఎస్.టి,ఎస్.సి బి.సి., జనరల్ రిజర్వేషన్లకు సంబంధించి మహిళా రిజర్వేషన్ కొరకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లు, బి.సి. డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బి.సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 3 ఎస్. టి., 4 ఎస్. సి., 9 బి. సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాచుపల్లి బైరని బిన్ చెరువు బాధితులకి అండగా బీజేపీ

**నిజాంపేట్, సిటీటైమ్స్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ బైరని బిన్ చెరువు అనుకొని 20ఏళ్లుగా నివాసముంటూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా నీట మునిగిన బాధిత 100కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ బాచుపల్లి కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. గత 20ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివాసముంటున్న ఈ పేద ప్రజలని ఒక పక్క నుండి ఇంకో పక్క తరలిస్తూ చెరువులో మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని వేరే వేరే ప్రాంతాల వాళ్ళకి బాచుపల్లి మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇదే బాచుపల్లిలో ఇల్లులు లేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బాధిత గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణ సహాయం కింద 50వేల రూపాయలు ఇయ్యడంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారాయణ మూర్తి,గజ్జెల్లి సంతోష్, కాసాని సంతోష్, అశోక్ నాయక్, ప్రహ్లాద్, విజ్ఞాన్ రెడ్డి, భార్గవి రెడ్డి, లోకేష్, వినీత్ రెడ్డి, బీజేవైఎం నాయకులు సాయి రామ్ రెడ్డి, పీఎస్ కార్తీక్, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమం





**కూకట్ పల్లి, సిటీటైమ్స్:**

పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అందుబాటులోని వనరులను సద్వినియోగం చేసుకోవాలని టిజిఆర్ఈడిసిఓ జిల్లా అధికారులు శనివారం కూకట్ పల్లి డివిజన్ పరిధిలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం, అవగాహన సదస్సును నిర్వహించి స్కీం కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పి యం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన, పీఎం కుసుమ్ యోజన, బయోగ్యాస్, సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి పవన్ చందు,కూకట్ పల్లి ఎఈ చైతన్య ,ఆల్విన్ కాలనీ ఎఈ పీర్య నాయక్ సూచించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. దరఖాస్తుల కోసం (www.pmsuryaghar.gov.in) వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఓంప్రకాష్, సిబ్బంది, కూకట్పల్లి నగర వాసులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగంలో ఉత్తమ ప్రభుత్వ విద్యాసంస్థగా నిథిమ్ కు అవార్డు






**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు2025లో భాగంగా జరిగిన టూరిజం కాన్క్లేవ్ 2025లో నిథిమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి వెంకట రమణ మార్గదర్శకత్వంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (నిథిమ్) పర్యాటక రంగంలో ఉత్తమ ప్రభుత్వ విద్యా సంస్థగా గుర్తింపు పొందడం అభినందనీయమని మంత్రి తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శనివారం ఈ అవార్డును పర్యాటక డీన్ డాక్టర్ నీరాజ్ గోహిల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంకె గణేష్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక అధికారి పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, డిజిపి డాక్టర్ జితేందర్, చైర్మన్ రమేష్ పటేల్, క్రాంతి పాల్గొన్నారు.



# రాయల్ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

చింతల్ లోని రాయల్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు ఆటపాటలతో బతుకమ్మ 7వ రోజు హోరెత్తించారు. ప్రకృతి నుంచి సేకరించిన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఉయ్యాల లాగా ఊగుతూ బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు. అనంతరం నీటిలో వాటిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అందంగా పేర్చిన బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి రమేష్ బాబు, ఎన్ వెంకట్ రెడ్డి, సిహెచ్ గోవిందరెడ్డి, కే రామకృష్ణ, జై శంకర్ గౌడ్ అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# వైభవోపేతంగా నిజాంపేట్ లో విజయదశమి మహోత్సవాలు



## ప్రత్యేక పూజలు చేసిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ నర్సింహారెడ్డి

**నిజాంపేట్, సిటీటైమ్స్:**

విజయదశమి మహోత్సవంలో భాగంగా 6వ రోజు వారాహి అమ్మవారు వరాలు ఇచ్చు తల్లిగా కోరిన కోరికలు తీర్చి అన్నిటా జయమును కలగజేయునని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మ ప్రజలు కోరిన కోరికలు తీరాలని, అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దోషములన్ని తొలగిపోవాలని కోరుతూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ వారాహీ హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాదించారు. మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి విజయదశమి మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, కడియాల ఇందిరా, శ్రీశైలం యాదవ్, గిరీష్ కుమార్ నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# 151వ వారం హోప్ ఫౌండేషన్ వారి అన్నదానం

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**



హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ ఆధ్వర్యంలో హుడా కాలనీలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ప్రతి శనివారం అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమంలో భాగంగా ఈ శనివారంతో 151 వారానికి చేరుకుందని ,ఈ సంధర్భంగా సుమారు 2500 మంది పేద ప్రజలు పాల్గొని అన్నసమారాధన గావించారని, ప్రతి శనివారం ఇక్కడికి వచ్చి కడుపునిండ భోజనం చేస్తున్నామని పలువురు పేద ప్రజలు తెలిపారు. రోజంతా కష్టపడితేగాని పూటగడవదు, కాని ప్రతి వారం ఇక్కడ మాత్రం ఉచితంగా భోజనం లభిస్తుందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వారి బ్యాంకు ఖాతాల సెటిల్మెంట్ 15 రోజుల్లోనే

చనిపోయిన వారి బ్యాంకు ఖాతాలు, లాకర్లకు సంబంధించిన క్లెయిమ్ సెటిల్మెంట్ నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) శుక్రవారం సవరించింది. 15 రోజుల గడువులోగా సెటిల్మెంట్ ప్రక్రియ పూర్తవ్వాలని, ఒక వేళ ఆలస్యమైతే నిర్దిష్ట పరిహారాన్ని నామినీలకు ఇవ్వాల్సి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఆ మేరకు 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెటిల్మెంట్ ఆఫ్ క్లెయిమ్స్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ డిసీజ్డ్ కస్టమర్స్ ఆఫ్ బ్యాంక్స్) డైరెక్షన్స్ 2025' కింద సవరించిన నిబంధనలను జారీ చేసింది. వీటిని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని.. 2026 మార్చి 31 కంటే ఆలస్యం కారాదని తెలిపింది.

**నామినేషన్ లేదా సర్వైవర్షిప్ క్లాజ్తో ప్రారంభించిన డిపాజిట్ ఖాతాలకు సంబంధించి, డిపాజిటర్లు మరణించినపుడు నామినీ/సర్వైవర్కు వాటిని బదిలీ చేయడం బ్యాంకుల బాధ్యత అని ఆర్బీఐ తెలిపింది.**

సిటీటైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com

# అపర్ణ కంస్ట్రక్షన్ గోడ తొలగింపుతో తీరిన వరద సమస్య

**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండలోని ప్రభుపాద లే ఔట్ కాలనీ లో గల వరద నీటి కాల్వకు అడ్డుగా అపర్ణ కంస్ట్రక్షన్ వారు గోడ కట్టడం వలన వరద నీటి సమస్య ఏర్పడిందని, ఆ గోడను తొలగించడంతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించి నాలా ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు పనులను పరిశీలించిన సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరుని అన్నారు. వర్షం పడిన ప్రతి సారి కాలనీ ముంపునకు గురవుతుంది అని, అపర్ణ కంస్ట్రక్షన్ వారు గోడ కట్టడం వలన వరద నీరు ప్రవాహం సరిగ్గా వెళ్లక కాలనీలు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. అపర్ణ వాళ్ళు మసీదు బండ, గోపన్ పల్లి, గంగారం లో కూడా నాళాల ను మళ్లించి వారి స్వలాభం కోసం నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు అన్నారు. వరద నీటి కాల్వ నిర్మాణం పై పలు సూచనలు ,సలహాలు ఇవ్వడం జరిగినదని, ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:** దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పిఏసి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. శనివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మధీనా గూడా రామకృష్ణ నగర్ కాలనీలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండ విలేజ్ లో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిసి చైర్మన్ జేరిపాటి జైపాల్, మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అనిల్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, మల్లేష్, కోడిచెర్ల రాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ ప్రస్థానం స్ఫూర్తిదాయకం: జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ సేవలు, ఉద్యమ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కమిషనర్, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొని అదే విలువలను జీవితాంతం పాటించారన్నారు. తెలంగాణలో పురుడుపోసుకున్న తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం సహా అనేక ప్రజా ఉద్యమాలకు ఆయన ప్రత్యక్ష సాక్షి గా, మూడు తరాలకు వారధిగా నిలిచారని కమిషనర్ కొనియాడారు . కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, అదనపు సీసిపి గంగాధర్,పిఆర్ఓ మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో కొండా లక్ష్మణ్ గారిది ప్రత్యేక పాత్ర





**- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి...**
**- షాద్ నగర్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు...**
**- నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ సిటీ టైమ్స్ సెప్టెంబర్ 27**

నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖుడని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో,నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని నిఖార్సయిన తెలంగాణ వాదని తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత కూడా అని ఆయన జయంతి సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు శ్రీనివాస్ గౌడ్, కానుగు అనంతయ్య,బీఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి.పద్మశాలి సంఘమ్ అధ్యక్షుడు కోట జనార్ధన్,కార్యదర్శి చేన్న బాలరాజ్,కోశాధికారి బాస రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఒగ్గు కిషోర్,ప్రచార కార్యదర్శి సంకూరి నరేందర్,దాస కృష్ణయ్య, రామస్వామి,దాస రమేష్, బోనగిరి భాస్కర్,పాలది శివ, దిద్ది గోపాల్, మ్యాన బాలకృష్ణ,సాఖ రాములు ,ఏరవ రమేష్,ఏలూరి లింగం, మునిగపాటి నర్సింలు,మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మ్యాన అరుణ,ఏలూరి వసంత,తాదూరి విజయ,యువనాయకులు దినేష్ సాగర్ చెట్ల వెంకటేష్,నందిగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సరూర్ నగర్ స్టేడియంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ కమిషనర్ సమీక్ష

**వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి కమిషనర్**

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):**

సెప్టెంబర్ 29న సరూర్ నగర్ స్టేడియంలో బతుకమ్మ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాట్లను ఎల్.బీ.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, ఏసీ యూసీడీ పంకజ, అధికారులతో కలిసి సందర్శించారు. ఓపెన్ గ్రౌండ్స్, ఇండోర్ స్టేడియం, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి, ఏర్పాట్లను సమీక్షించారు. వేడుకల సందర్భంగా ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముదస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.

# నగరంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్ సేఫ్టీ డ్రైవ్

**- డ్రైవ్ లో భాగంగా నేటి వరకూ 12,564 గుంతలను పూడ్చివేత**
**- ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్**





**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, కవర్ రీప్లేస్మెంట్లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 27 శనివారం నాటికి నగరంలో మొత్తం 14,871 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 12,564 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. నిన్నటి వరకు 12,547 గుంతలను పూడ్చివేయగా, ఇవాళ ఒక్కరోజే 17 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.

జోన్ల వారీగా వివరాలు:
ఎల్.బి.నగర్ జోన్లో 2,611 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
చార్మినార్ జోన్లో 1,982 గుంతలను పూడ్చడం జరిగింది.
ఖైరతాబాద్ జోన్లో 1,693 గుంతలను పూడ్చడం జరిగింది.
శేరిలింగంపల్లి జోన్లో 1,405 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
కూకట్పల్లి జోన్లో 2,077 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది.
సికింద్రాబాద్ జోన్లో 2,796 గుంతలను పూడ్చడం జరిగింది. జీహెచ్ఎంసీ అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులు వేగంగా పూర్తిచేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశించారు.

# చార్మినార్ జోనల్ కమిషనర్ గా అదనపు కమిషనర్ సి. ఎన్ రఘు ప్రసాద్ కు ఇంచార్జీ బాధ్యతలు

**హైదరాబాద్, సిటీ టైమ్స్:**

చార్మినార్ జోనల్ కమిషనర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి అక్టోబర్ 4 నుండి అక్టోబర్ 26 వరకూ వ్యక్తిగత సెలవులపై వెళ్లనుండడంతో జి హెచ్ హెమ్ సి అదనపు కమిషనర్ రఘు ప్రసాద్ కు ఇంచార్జీ బాధ్యతలను స్వీకరించారు. ఈ మేరకు శనివారం కమీషనర్ ఉత్తర్వులను జరిచేశారు.







## గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు నిర్మించాలన్న

# ఆలోచన మా ప్రభుత్వం చేస్తుంది

**- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు నిర్మించాలన్న ఆలోచన మా ప్రభుత్వం చేస్తుందనీ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్ పుర జగదీష్ నగర్ కాలని లోని నారాయణ జోపిడి సంఘం వద్ద 22 కోట్ల 32 లక్షల రూపాయల వ్యయంతో 5 బ్లాక్ లుగా నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్టు ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు ప్రారంభించారు. తిరుమలగిరి పరిధిలో గాంధీ నగర్ లో 47 మంది లబ్ధిదారులు ,శ్రీరామ్ నగర్ లో 9 మంది లబ్ధిదారులు , సికింద్రాబాద్ పరిధిలో నారాయణ జోపిడి వద్ద 288 మొత్తం 344 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు మంత్రులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హౌసింగ్ పీడీ గౌతం, కలెక్టర్ దాసరి హరిచందన లు పాల్గొన్నారు.మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రసూల్ పురలో మొండి గోడలతో వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయాన్ని నా దృష్టికి



తీసుకొచ్చినప్పుడు 6,7 నెలల్లో పూర్తి చేసి ఇస్తామని గతంలో నేను హామీ ఇచ్చాను. ఆ హామీ మేరకు ప్రణాళికా బద్ధంగా, యుద్ధ ప్రాతిపదికన ఆ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశామన్నారు. పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీకైన సొంతింటిని ఇవ్వాలనేదే ఈ ప్రభుత్వం లక్ష్యం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామనీ మంత్రి తెలిపారు. జి హెచ్ హెమ్ సి పరిధిలో అర్హులైన వారికి వారున్న చోటనే అపార్ట్ మెంట్ల మాదిరిగా ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కూడా త్వరలోనే పూర్తి చేసి పేదలకు అందిస్తాం. కంటోన్మెంట్ ప్రజలకు ప్రభుత్వం త్వరలోనే శుభవార్త చెబుతుంది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరినట్టుగా గతంలో పేదల కోసం కట్టించిన అపార్ట్ మెంట్లకు మరమ్మతులు చేయిస్తామన్నారు. కంటోన్మెంట్ ఏరియాలో ఇండ్లు కట్టుకున్న పేదలను ఆర్మీ అధికారులు ఇబ్బంది పెట్టకుండా స్థానిక ఎం.పి. ఈటెల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు తేవాలని కోరుతున్నానని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం నిధుల కొరత తో పెండింగ్ లో ఉంటే మా ప్రభుత్వం నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్ల ను పూర్తి చేసిందన్నారు. ఈరోజు వారు గృహ ప్రవేశం చేసుకున్నారు..వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత 10 సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు.. ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూశారని చెప్పారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..గ్రామాల్లో పెద్ద ఎత్తున పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయనీ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు హైదరాబాద్ లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలనే దానిపై ముఖ్యమంత్రి తోపాటు హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా నేను ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చిస్తున్నాని తెలిపారు. వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించాలనే ప్రణాళికలు వేస్తున్నామన్నారు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.హైదరాబాద్ లో స్లమ్స్ ,గుడిసెలు ఇల్లు లేని వారికి .. అక్కడ ఉన్న స్థలాలు ఇస్తే మొదటి ప్రాధాన్యత కల్పించి ఇల్లు నిర్మిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ లో 60 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశాం...ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పునసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్..500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు. నారాయణ జోపిడి వద్ద ఏర్పాటు అయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలని ఆదర్శం కావాలన్నారు.

## ఉప ఎన్నిక నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేలా

# నోడల్ అధికారులు సన్నద్ధం కావాలి

**- జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్**

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):**
జూబ్లీహిల్స్ అసెంబ్లీ వర్గ ఉప ఎన్నికలకు సంబంధించి నియమించిన నోడల్ అధికారులు తటస్థంగా ఉంటూ నిబంధనలకు లోబడి నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సర్వసన్నద్ధంగా ఉండాలని జీహెచ్ఎంసీ కమిషనర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ అన్నారు.శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నోడల్ అధికారుల సన్నద్ధతను సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల నిర్వహణ నిష్పక్షపాతంగా, పారదర్శక గా ఉండాలని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓటర్లుగా ఉన్న ఉద్యోగులను ఎన్నికల విధుల్లో నియమించకూడదని అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాలలో రిటర్నింగ్ అధికారి పాల్గొని నోడల్ అధికారులకు వారి బాధ్యతలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. ఎన్నికలలో నోడల్ అధికారులందరి పాత్ర, బాధ్యత తెలిసేలా సమగ్రపాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు , వృద్ధుల ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ట్రాన్స్పోర్ట్ , పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సీవిజిల్, టోల్ ఫ్రీ నంబర్లు, ఇతర వ్యవస్థల ద్వారా వేగంగా స్పందించేలా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు, గోడ రాతలు, హోర్డింగులను వేగంగా తొలగించాలన్నారు. సమీక్ష సమావేశంలో ఏసీ రెవెన్యూ , ఐటీ అనురాగ్ జయంతి, ఏసీ ఎలక్షన్స్ హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ కమిషనర్లు అపూర్వ చౌహాన్, హేమంత్ సహదేవరావు, అదనపు కమిషనర్లు కె. వేణుగోపాల్, శ్రీమతి అలివేలు మంగతాయారు, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# వరద ప్రభావిత ప్రాంతాలలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పర్యటన

**- ముసారాంబాగ్ లో మూసి నదిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పరిశీలన**
**- పునరావాస కేంద్రాల్లో వసతుల పరిశీలన**
**- ఆందోళన వద్దు... ప్రభుత్వం అండగా ఉంటుంది: వరద బాధితులకు కమిషనర్ భరోసా**
**- జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్ ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్)**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. మూసి నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలలోకి తండ్రి వెళ్లాలన్నారు. జిహెచ్ఎంసి అధికారులు 24*7 అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని కమిషనర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. మూసి ఉధృతి పెరగడంతో పరివాహక

**వరద ప్రభావిత ప్రాంతాలలో కమిషనర్ ఆర్.వి. కర్ణన్ శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ముసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నిర్మాణంలో ఉన్న కొత్త వంతెన పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన వంతెన పనులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని ఇంజనీర్లు కమిషనర్ కు తెలిపారు. వరద ఉధృతికి కారణంగా P1, P2 పిల్లర్ల మధ్య ఏర్పాటు చేసిన సెంట్రింగ్ మాత్రమే కొట్టుకుపోయిందని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్‌కు వివరించారు. తరువాత కమిషనర్ అంబర్‌పేట సర్కిల్‌లోని గోల్నాకలంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జీహెచ్ఎంసీ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. వరద ప్రభావితులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో అందిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లోని బాధితులకు భోజనం, తాగునీరు , వైద్య ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలెవరూ ఆందోళన చెందనవసరం లేదని.. ప్రభుత్వం అండగా ఉంటుందని కమిషనర్ ఆర్ వి కర్ణన్ వరద బాధితులకు భరోసా ఇచ్చారు**





## ఒంటెల రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డి.ఎస్.పి కృపాకర్

**సిటీ టైమ్స్ ప్రతినిధి హుజురాబాద్ సెప్టెంబర్ 27**
హుజరాబాద్ పట్టణానికి చెందిన ఒంటెల రమణారెడ్డి లింగారెడ్డి రాజిరెడ్డిల మాతృమూర్తి కీర్తిశేషులు ఒంటెల రాధమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న డి.ఎస్.పి కృపాకర్ శుక్రవారం తన మిత్రులతో కలిసి వచ్చి రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని... సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధమ్మ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. జీవితంలో వృద్ధాప్యం సహజమని.. పిల్లాపాపలతో కుటుంబాలు ఆనందమయంగా వర్ధిల్లాలి అంటే ప్రతి కుటుంబంలో "పండుటాకులు"ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంటుందని ఈ సందర్భంగా కృపాకర్ అభిప్రాయపడ్డారు. పెద్ద మనుషులు ఉన్న ఇళ్లలో ఒక విధమైన పెద్దరికం కనబడుతుందని... అలాగే ఒక విధమైన మానవీయ కోణం మన మధ్య వైబ్రేషన్ కలిగిస్తుందని ఆయన తెలిపారు. ప్రముఖ వ్యాపారిగా ఒంటెల లింగారెడ్డి తనకు అనేక సంవత్సరాలుగా సుపరిచితుడని.. ఒక విధంగా చెప్పాలంటే ఆయనే తమ కుటుంబ సభ్యుడిని... అదృష్టం కలిసి రాకపోవడం వల్ల రాజకీయంగా.. వ్యాపార పరంగా ఎంతో ఉన్నత స్థితికి ఆయన ఎదగవలసి ఉన్నప్పటికీ పరిస్థితులు సహకరించలేదని గుర్తు చేశారు. అయినప్పటికీ నేటికీ కూడా అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో... అన్ని పార్టీలకు చెందిన ముఖ్య నేతలతో కార్యకర్తలతో ప్రజాప్రతినిధులతో ఒంటెల లింగారెడ్డికి ఉన్న సంబంధాలు తెలిస్తే ఆశ్చర్యపోతారని డిఎస్పి కృపాకర్ లింగన్నతో ఉన్న సంబంధాలను దృష్టిలో పెట్టుకొని పై విధంగా వ్యాఖ్యానించారు. భారత రాష్ట్ర సమితికి చెందిన వరంగల్ జిల్లా ముఖ్య నాయకుడు చందుపట్ల నరసింహారెడ్డి... బిజెపి సీనియర్ నేత విజయేందర్ రెడ్డి.. తుమ్మనపల్లికి చెందిన నర్ర తిరుపతిరెడ్డి... హనుమకొండ కు చెందిన ప్రముఖ బిజినెస్ మాగ్నెట్ కోట గోపాల్ రెడ్డి ( మడక ).. రియల్ ఎస్టేట్ వ్యాపారి రమేష్ తదితరులు లింగన్న కుటుంబాన్ని ఈరోజు పరామర్శించి తమ సంతాపం తెలియజేశారు

## మూసి వరద బాధితుల కోసం జీహెచ్ఎంసీ 10 ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు



**- మలక్‌పేట్, అంబర్‌పేట్, గోషామహల్ సర్కిల్స్ పరిధిలో ఏర్పాటు**
**- ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్న కమిషనర్ ఆర్ వి కర్ణన్**

**హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్)**
మూసి వరద ప్రభావితుల కోసం జీహెచ్ఎంసీ పలు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు మొత్తం 1,467 మంది బాధితులు ఈ కేంద్రాల్లోకి తరలించారు. మలక్‌పేట్, అంబర్‌పేట్, గోషామహల్ సర్కిల్స్ పరిధిలోని పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, మొదలైన ప్రదేశాలను పునరావాస కేంద్రాలుగా మార్చి బాధితులకు తక్షణ సాయం అందిస్తున్నారు. ఈ కేంద్రాల్లో బాధితులకు భోజనం, తాగునీరు, ఆరోగ్య శిబిరాలు, అవసరమైన వారికి వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ స్వయంగా ఈ పునరావాస కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చూడాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## గత75 ఏళ్లుగా వెల్టూర్ సర్పంచ్ పదవి ఎస్సీల రిజర్వేషన్ కు నోచుకోకపోవడం దారుణం..

**- ప్రజా ప్రభుత్వంలోనూ దళితులకు తీవ్ర అన్యాయం జరిగింది**
**- కాంగ్రెస్ సీనియర్ నేత డీ.ఎస్. మహేష్ తీవ్ర ఆవేదన...**



**పెద్దమందడి సిటీ టైమ్స్ సెప్టెంబర్27**
**పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామం సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్ 75 ఏళ్లుగా కల్పించలేదని కాంగ్రెస్ నాయకులు డీ.ఎస్. మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, "స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రకటించడంతో దళితులు ఎంతో ఆశతో ఎదురుచూశారు. కానీ మరోసారి నిరాశే మిగిలింది. 75 ఏళ్లుగా దళితులకు న్యాయం జరగకపోవడం ప్రజాస్వామ్యానికి, సామాజిక సమానత్వానికి ముప్పు" అని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినా దళితుల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు చేపట్టకపోవడం తీవ్ర అన్యాయం అని మహేష్ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ అంశంపై వెంటనే పునరాలోచన చేయాలని, అవసరమైతే హైకోర్టు దాకా వెళ్లి దళితుల హక్కుల కోసం పోరాడతామని ఆయన స్పష్టం చేశారు.**

సిటీ టైమ్స్
www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com



# పెద్దమండడి ఇలాఖా లో మహిళ ల పరిపాలన...

- మండలంలోని సర్పంచులు. ఎంపీటీసీల రిజర్వేషన్లు ఇవే...
- బీసీ మహిళలనే వరించిన పెద్దమండడి జడ్పీటిసి . ఎంపీపీ స్థానాలు..
- జడ్పీటిసి బీసీ మహిళ..
- ఎంపీపీ కూడా బీసీ మహిలే.....

పెద్దమండడి సిటీ టైమ్స్ సెప్టెంబర్ 27

1) జగత్ పల్లి ఎంపిటిసి బిసి ఉమెన్. సర్పంచ్ బీసీ జర్నల్.
2) మణిగిల్ల ఎంపిటిసి బీసీ ఉమెన్. సర్పంచ్ బీసీ జర్నల్
3) పెద్దమండడి ఎంపిటిసి 1 జర్నల్. ఎంపీటీసీ 2 బీసీ జర్నల్. సర్పంచ్ జర్నల్ ఉమెన్
4) దొడగుంటపల్లి ఎంపిటిసి ఎస్సీ జనరల్. సర్పంచ్ ఎస్సీ జర్నల్
5) అల్వాల సర్పంచ్ జర్నల్
6) చిన్న మండడి ఎంపీటీసీ ఎస్సీ ఉమెన్. సర్పంచ్ ఎస్సీ జర్నల్.
7) వీరాయపల్లి సర్పంచ్ జర్నల్.
8) పామిరెడ్డిపల్లి ఎంపీటీసీ బీసీ జర్నల్. సర్పంచ్ బిసి ఉమెన్.
9) బలిజపల్లి ఎంపీటీసీ బీసీ జర్నల్. సర్పంచ్ ఎస్సీ ఉమెన్
10) జంగమయ్యపల్లి సర్పంచ్ బిసి ఉమెన్.
11) మోజర్ల సర్పంచ్ బీసీ జర్నల్.
12 ) మద్దిగట్ల ఎంపీటీసీ జర్నల్ ఉమెన్. సర్పంచ్ బీసీ జర్నల్.
13) అమ్మపల్లి సర్పంచ్ జర్నల్ ఉమెన్.
14) గట్ల కానాపురం ఎంపీటీసీ ఎస్టీ జర్నల్. సర్పంచ్ బీసీ ఉమెన్..
15) స్కూల్ తండా సర్పంచ్ జర్నల్.
16) నాగులకుంట తండా సర్పంచ్ జర్నల్..
17) వెల్టూరు ఎంపిటిసి జర్నల్ సర్పంచ్ బిసి ఉమెన్..
18) చిలకటోని పల్లి సర్పంచ్ జర్నల్ ఉమెన్..
19) బుగ్గపల్లి తండా సర్పంచ్ జర్నల్..
20) అనకాపల్లి తాండ ఎస్టీ జర్నల్.
21) చికురు చెట్టు తండా సర్పంచ్ ఎస్టీ వుమెన్.
22) ముందరి తండా సర్పంచ్ ఎస్ టి ఉమెన్
23) మంగంపల్లి సర్పంచ్ రిజర్వేషన్ ఎస్టి జర్నల్..

పెద్దమండడి మండలానికి సంబంధించిన ఎంపిటిసి సర్పంచుల రిజర్వేషన్లు దాదాపు గా కరారు అయినట్లే..

# చిత్తుచిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ..



- రంగురంగుల పూలతో బతుకమ్మలు
- అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు
- నాగారం కమిషనర్ భాస్కర్ రెడ్డి

నాగారం, సెప్టెంబర్ 27, (సిటీ టైమ్స్):
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్, రోడ్ నెం. 5 వద్ద బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి,రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ప్రదీప్, ఎ. బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో ఐక్యతను, సంతోషాన్ని పెంపొందిస్తాయని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాలనీ వాసులు, ముఖ్యంగా మహిళలు, ఈ సంబురాలను విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొనడాన్ని ఆయన అభినందించారు.



## మూసి పరివాహక ప్రాంతాల్లో పర్యటిస్తున్న

# మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్, కమిషనర్

హైదరాబాద్, సెప్టెంబర్ 27,(సిటీ టైమ్స్)

జంట జలశయాల గేట్లు ఎత్తడంతో పై నుండి వస్తున్న వరద వల్ల చాదర్ ఘాట్ బ్రిడ్జి మునిగిపోవడం తో చాదర్ ఘాట్ ఘాట్ బ్రిడ్జిని మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం పరిశీలించారు.అనంతరం ఎంజీబీఎస్ బస్ స్టేషన్ , మలక్ పేట లోని పునరావాస కేంద్రాలను మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయలక్ష్మీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన ,ఇతర అధికారులు తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడారు. వరద ప్రభావం అధికంగా ఉండడంతో బ్రిడ్జి పై ప్రజలను ఎవరిని అనుమతించవద్దని పోలీసులను మంత్రి పొన్నం ఆదేశించారు. చాదర్ ఘాట్ బ్రిడ్జి సైడ్ వాల్స్ దెబ్బతినడంతో వరద తగ్గిన తరువాత వెంటనే బ్రిడ్జి పై నుండి ఎవరిని అనుమతించవద్దని సూచించారు.మూసి పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలు మునిగిపోవడంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారని ఇళ్ల వద్దకు ఎవరు రాకుండా చూసుకోవాలని తెలిపారు. రాత్రి వరద దాటికి మునిగిపోయిన ఎంజీబీఎస్ బస్ స్టేషన్ ను పరిశీలించారు.. బస్సులు డైవర్ట్ చేయడంతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా తీసుకున్న చర్యల పై ఆరా తీశారు..జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు ఆల్టర్నేటివ్ రూట్లో వెళ్తుండడంతో వాటి బస్సు సూచనలు ప్రజలకు తెలియజేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు



ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిహెచ్ఎంసి హైదరాబాద్ అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.. భారీ వర్షానికి చాదర్ఘాట్ లో లెవెల్ బ్రిడ్జ్ మునిగిపోయి పైనుంచి వరద పోతుందని మంత్రి చెప్పారు.ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిపోయిందని, పురానాపూల్ వంతెన పై నుంచి వరద పోతుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ప్రత్యక్షంగా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించమని, వరద వచ్చినప్పుడు ఎక్కడ ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు తాగునీటి సౌకర్యము, ఆహార పదార్థాలు, పిల్లలకు పాలు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాట్టు చెప్పారు.

జిహెచ్ఎంసి , హైదరాబాద్ కలెక్టర్, హైడ్రా, పోలీస్ వివిధ విభాగాలు సమన్వయం చేసుకొని పనిచేస్తున్నారని తెలిపారు.వర్షాలు ఊహించిన దానికన్నా ఎక్కువగా కురుస్తున్నాయి.. ప్రజలు సహకరించాలి కోరారు. అత్యవసరమైతేనే తప్ప బయటకి ఎవరు రాకూడదు మంత్రి ప్రజలకు పిలుపు నిచ్చారు. బ్రిడ్జి పైనుండి వరదలు పోతుండడం వల్ల మూసి ప్రధాన దారుల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉందని, రాత్రి ఒక్కసారిగా వరద రావడంతో ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని అన్నారు.పండగ పూట ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఉండడానికి ప్రత్యామ్నాయ మార్గాల్లో బస్సులు నడుపుతున్నామని మంత్రి పొన్నం తెలియ జేశారు. ఉత్తర తెలంగాణ నుండి వెళ్లే ప్రయాణికులు జేబీఎస్ బస్టాండ్ నుండి.. వరంగల్ వైపు వెళ్లే ప్రయాణికులు ఉప్పల్ నుండి, నల్గొండ వైపు వెళ్లే ప్రయాణికులు హయత్ నగర్ నుండి, మహబూబ్ నగర్ వైపు వెళ్లే ప్రయాణికులు అరంగర్ వైపు నుండి బస్సులు నడుపుతునట్టు మంత్రి తెలిపారు.ప్రయాణికులు లోకల్ బాసుల ద్వారా అక్కడికి వెళ్లి జిల్లా బస్సులకు ఎక్కి గమ్యస్థానాలకు వెళ్ళవచ్చు అని చెప్పారు. ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు.ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకున్నాని మంత్రి ప్రకటించారు. వరద అధికంగా వస్తున్న ఇళ్లలో నే ఉండి ప్రాణాపాయం తెచ్చు కోవద్దని స్థానికులను కోరారు. చాదర్ ఘాట్ బ్రిడ్జి సైడ్ వాల్స్ కొట్టుకుపోయాయి.. ఇంజినీర్స్ ల పర్యవేక్షణ చేసిన తరువాతనే దానిని మళ్ళీ ఉపయోగిస్తామని తెలిపారు. ప్రతిపక్షాలు బాధ్యత రాహిత్యంగా మాట్లాడితే సరికాదు.. విమర్శ కే పరిమితం అయితే ఇప్పుడు కూడా రాజకీయం చేస్తే వారి కర్మగా పేరుకొన్నారు.ప్రకృతిని ఎదిరించే శక్తి ఎవరికి ఉండదని అన్నారు చెరువులు వరదలు ,కాలువలు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతునమని తెలిపారు.ఎవరికి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని అన్నారు. ఎక్కడ ఇబ్బందులు ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరరు.

## స్వరాష్ట్రం కోసం తన పదవిని సైతం

# త్యాగం చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ





- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలు

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్
సెప్టెంబర్ 27,(సిటీ టైమ్స్):

స్వరాష్ట్రం కోసం తన పదవులను సైతం త్యజించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు తన పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. సహకార చట్టంలో అనేక మార్పులను తీసుకువచ్చి సహకార సంఘాల ద్వారా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషి చేశారని, స్వరాష్ట్రంగా తెలంగాణ వచ్చే వరకు తాను ఎలాంటి పదవులను చేపట్టబోనని ప్రతిజ్ఞ చేశారని, 90 సంవత్సరాల వయసులోను సైతం ఆయన ఎలాంటి భయం లేకుండా రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 110 వ జయంతి లో భాగంగా కొండా లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవడం ఎంతో సంతోషమని అన్నారు. నివాళులర్పిస్తూ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను నేటి యువతి, యువకులకు అందరికి తెలియాలన్నారు. నేటి యువతకు ఆయన పోరాటలు, త్యాగాలను సైతం తెలుకోవడంలో ప్రాధాన్యత చూపాలన్నారు. త్యాగాలకు మరో పేరైన కొండా లక్ష్మణ్ బాపూజీ గురించి అందరికీ తెలియజేయడంతోపాటు ఆనాడు పోరాటాలు చేసిన ఉద్యమకారుల గురించి కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డి.కేషురాం, బిసి ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని,చేర్యాల పురపాలికలకు

# జీహెచ్ఎంసీ స్వచ్ఛత పాఠాలు

- సానిటేషన్, వ్యర్థ నిర్వహణ ,శుభ్రత చర్యల పై స్వచ్ఛ షెహర్ జోడి ఇనిషియేటివ్ లో భాగంగా 100 రోజుల పాటు మార్గదర్శనం
- మేయర్ సమక్షంలో జీహెచ్ఎంసీ కమిషనర్, మంథని , చేర్యాల కమిషనర్ల ఒప్పందం*

హైదరాబాద్, సెప్టెంబర్27,(సిటీ టైమ్స్):





మంథని , చేర్యాల పురపాలికలకు జీహెచ్ఎంసీ స్వచ్ఛత పాఠాలు చెప్పనుంది. మార్గదర్శనంతో పాటుగా పురపాలికల్లోసానిటేషన్, వ్యర్థ నిర్వహణ, శుభ్రత ప్రక్రియలను ప్రభావంతంగా చేపట్టేందుకు సాంకేతిక, ఆపరేషనల్ సహకారం జీహెచ్ఎంసీ అందించనుంది. స్వచ్ఛ భారత్ మిషన్ - అర్బన్ (ఎస్ బి ఎం యూ) 2.0 క్రింద గృహ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎం ఓ యూ) ఇటీవల ప్రారంభించిన "స్వచ్ఛ్ శెహర్ జోడీ (ఎస్ ఎస్ జె)" కార్యక్రమంలో భాగంగా,జి హెచ్ హెమ్ సి మంథని మున్సిపాలిటీ మరియు చెరియల్ మున్సిపాలిటీతో భాగస్వామ్యం చేసుకుంది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈ మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, మంథని కమిషనర్ వెంకన్న , చేర్యాల కమిషనర్ ఎస్ నాగేందర్ లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఒప్పందం చేసుకున్నారు. ఒప్పంద కార్యక్రమంకు అదనపు కమిషనర్ (హెల్త్ & శానిటేషన్) సి.ఎన్. రఘు ప్రసాద్, ఎస్ బి ఎం నోడల్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాస రెడ్డి లు హాజరయ్యారు. స్వచ్ఛ శెహర్ జోడీ కార్యక్రమంలో, ప్రదర్శనలో ముందంజలో ఉన్న పట్టణాలు (మెంటార్స్) తక్కువ ప్రదర్శన చూపుతున్న పట్టణాలకు (మెంటస్) 100 రోజుల మెంటార్షిప్ ప్రోగ్రామ్ ద్వారా మార్గదర్శనం చేయనున్నాయి. ఈ సహకారం 8 ప్రధాన రంగాలపై కేంద్రీకృతమై ఉంటుంది.ఘన వ్యర్థాల వర్గీకరణ, రవాణాఘున వ్యర్థాల నిర్వహణ, సానిటేషన్ వ్యర్థ జలాల నిర్వహణ , డిస్లడ్జింగ్ సేవల మెకానైజేషన్ , శానిటేషన్ కార్మికుల సంక్షేమం స్వచ్ఛత కోసం అవగాహన కార్యక్రమాలు, పౌరుల అభిప్రాయాలు, ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో మార్గదర్శనం చేయనున్నారు. ఇదే రోజు ఐ ఐ టి ఢిల్లీ టెక్నోపార్క్, సోనిపట్లో జరిగిన జాతీయ స్థాయి ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా జీహెచ్ఎంసీ, మెంటార్ సిటీగా తన మెంటీ సిటీలకు స్వచ్ఛత, పౌర సంతృప్తి మెరుగుపరిచే దిశగా సహకారం అందించనుంది. ఇది స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2025కు ముందుగానే పట్టణాల్లో కొలిచే మార్పులు తీసుకురావడానికి దోహదం చేయనుంది.

# పోటీ చేయకుండా పారిపోతాడేమో

**- కొడంగల్ ప్రజలు జోష్ మీదున్నారు**

**- అది చూస్తుంటే రేవంత్ ఇక్కడ పోటీ చేయడేమో**



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రేవంత్ రెడ్డి మీద కొడంగల్ ప్రజలకు కోపం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన్ను ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకొని ఉన్నారని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీకి చెందని పలువురు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇవాళ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొడంగల్ ప్రజల జోష్ చూస్తుంటే రేవంత్ రెడ్డి ఇక్కడ పోటీ చేయకుండా పారిపోయేలా ఉన్నాడని ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి ఎంత పెద్ద మోసగాడో కొడంగల్ ప్రజలకు కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని కేటీఆర్ అన్నారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ గురించి శాసనసభలో రేవంత్ రెడ్డి అడ్డదిడ్డంగా మాట్లాడాడని మండిపడ్డారు. తొండలు కూడా గుడ్లు పెట్టని భూములు కొడంగల్లో ఉన్నాయంటూ అల్లుడి ఫ్యాక్టరీ కోసం భూములు తీసుకొని రైతుల పొట్టగొడుతుంటే చూస్తూ ఎలా ఊరుకుంటామని ప్రశ్నించారు. కొడంగల్ ఏమైనా రేవంత్ జాగీరా? రాజువా? అని నిలదీశారు. కొడంగల్ ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే ఎమ్మెల్యేగా గెలిచావు. ఢిల్లీకి మూటలు పంపి ముఖ్యమంత్రి అయ్యావని విమర్శించారు.

అహంకారపూరితంగా మాట్లాడిన ఎంతోమంది ఇవాళ అడ్రస్ లేకుండా కనుమరుగయ్యారని కేటీఆర్ గుర్తుచేశారు. కొడంగల్ ప్రజల ఆగ్రహంతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి కూడా అలానే అడ్రస్ లేకుండా కొట్టుకపోతారని మెచ్చారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి మూడేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బ్రహ్మాండంగా బంపర్ మెజారిటీతో గెలిపించి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలని సూచించారు.

రైతుల కోసం 40 రోజులు జైలుకుపోయిన నరేందర్ రెడ్డి ఒకవైపు, గెలిపించిన పాపానికి రోజు అవమానిస్తున్న తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డిలు ఇంకోవైపు ఉన్నారని తెలిపారు. కొడంగల్ ప్రజలు మళ్లీ మోసపోవద్దని సూచించారు. ఎంపీటీసీ అయినా, సర్పంచ్ అయినా, జడ్పీటీసీ అయినా, అన్ని నియోజకవర్గాలు ఒక ఎత్తు, కొడంగల్ ఒక ఎత్తు అని అన్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డికి తొడగొడితే ఢిల్లీ దద్దరిల్లుతుందని అన్నారు.. కొడంగల్ వాళ్లే రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అని చెప్పారని ఢిల్లీలోని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తెలుస్తుందని అన్నారు. మళ్లీ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఏ పని, ఏ హామీ అమలు చేయకపోయినా ప్రజలు తనను గెలిపించారని భావిస్తుందన్నారు. ఇక ఏ సంక్షేమ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం లేదని డిసైడ్ అవుతాడని హెచ్చరించారు.

కేసీఆర్ ఉన్నప్పుడు నాట్లు వేసేటప్పుడు రైతుబంధు పైసలు పడేవని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లు వేసేటప్పుడు మాత్రమే రైతుబంధు పైసలు వేస్తున్నాడని తెలిపారు. ఏ సంక్షేమ పథకంలో కోతలు విధించాలా అని ప్రతిరోజు రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడని అన్నారు. లగచర్లహకీంపేట తండాలో రేవంత్ రెడ్డి ఆడపిల్లలను ఎంతగా అవమానించాడో కొడంగల్ ప్రజలు మర్చిపోవద్దన్నారు. తెలంగాణలోని మొత్తం ఆడపడుచులను వాళ్ళు అవమానించినట్టేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు మంచి అవకాశమని అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి తీసుకువెళ్లాలని సూచించారు.

## బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంటే జీవో ఎట్ల తెస్తరు?

**- మరో 3 నెలల సమయం పడుతుంది కదా?**

**- మెమో వేయొచ్చు కదా? ఎందుకంతా హడావుడి?**

**- జీవో రద్దు కోరుతూ మాధవరెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణ**

**- విచారణ వచ్చే నెల 8కి వాయిదా వేసిన హైకోర్టు**



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ అభినందన్ కుమార్ శావిలి, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.... పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు? అని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్ ఏ స్టేజ్‌లో ఉందని ఏజీని అడిగింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలి అనే నిబంధన ఉంది కదా అని గుర్తు చేసింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని హడావుడిగా.. బీసీ రిజర్వేషన్లపై జీవో విడుదల చేయడం ఎందుకని అడిగింది. అవసరమైతే మరో 3 నెలల సమయం పడుతుందని మెమో వేయొచ్చు కదా అంటూ కీలక వ్యాఖ్యలు చేసింది.

బీసీ రిజర్వేషన్ల జీవోను రద్దు చేయాలని కోరుతూ మాధవరెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఇటీవలే పేపర్లో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్ వేయగా... హైకోర్టు తోసిపుచ్చింది. అయితే ప్రభుత్వం జీవో ఇవ్వటంతో... ఆయన మరోసారి హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టేందుకు తెలంగాణ హైకోర్టు ఇవాళ అనుమతించింది. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు న్యాయస్థానం... విచారణను వచ్చే నెల 8కి వాయిదా వేసింది. ఈ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారిస్తామని స్పష్టం చేసింది.

## గుజరాత్ మోడల్.. ఇంకేదో కాదు తెలంగాణ మోడల్





**హైదరాబాద్, సిటీ టైమ్స్**

కొత్తగా గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. "తెలంగాణ భవిష్యత్ నిర్మాణ బాధ్యత మీ చేతుల్లో ఉంది. ఒక బాధ్యతతో వ్యవహరించండి. మనమంతా కలిసి తెలంగాణను దేశానికి ఒక మోడల్‌గా నిలబెడదాం" అని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ప్రజా పాలన కొలువుల పండుగలో భాగంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన Group1 లో ఎంపికైన 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇతర మంత్రులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి , ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "గ్రూప్1 కు ఎంపికైన అభ్యర్థుల భుజాలపై తెలంగాణ భవిష్యత్తు పునర్నిర్మాణ బాధ్యత ఉంది. ఇదొక గొప్ప అవకాశం. బాధ్యతతో వ్యవహరించి నియామకాలు చేపట్టాం. ప్రభుత్వం ఒక గొప్ప లక్ష్యంతో ముందుకు వెళుతోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలన్న లక్ష్య సాధనలో మీ వంతు పాత్ర పోషించాలి. గుజరాత్ మాడల్ అనో, ఇంకేదో అనో కాదు. మన పోటీ దేశంతోనే కాదు. ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణను తీర్చిదిద్దాలి. అందుకు కంకణబద్ధులై పనిచేయండి. ఉద్యోగంలో చేరిన కొత్తలో గరం, గరంగా ఉండి, తర్వాత నరం, నరంగా మారి క్రమేణా బేషరంగా మారుతారన్న నానుడి తప్పు అని నిరూపించే బాధ్యత మీపై ఉంది. ఒక నిరుపేద, నిస్సహాయుడు మీవద్దకు వచ్చినపుడు వారికి సేవ చేసే విషయంలో మీ తల్లిదండ్రులు గుర్తుకు రావాలి. మీరంతా నిన్నటి వరకు నిరుద్యోగ యువకులు. ఈ రోజు నుంచి ఆఫీసర్లు. అఫీసర్లకు ఎంతో బలం ఉంది. మీ భవిష్యత్తుకు అది గ్రీన్ చానెల్.

మీ భవిష్యత్తును తీర్చిదిద్దాలని రూపాయి, రూపాయి కూడబెట్టి మీకోసం సర్వం త్యాగం చేసిన మీ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలి. ఉద్యోగులెవరైనా తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి జీతాల్లో 10 శాతం కోత పెట్టి తల్లిదండ్రుల ఖాతాల్లో వేసే చట్టం తెస్తాం. గ్రూప్ 1 ఉద్యోగం సాధించడానికి 3 లక్షలకుపైగా అభ్యర్థులు పోటీ పడితే అందులో 562 మంది ఎంపికయ్యారు. మీలో ఉన్న నైపుణం, చైతన్యం, పట్టుదల కారణంగా మీరు తెలంగాణ అభివృద్ధికి భాగస్వామ్యులయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 లో గ్రూప్ 1 నిర్వహిస్తే ఆ తర్వాత గత ప్రభుత్వం గ్రూప్ 1 నిర్వహించాలన్న ఆలోచన చేయలేదు. ఏ ఆకాంక్ష కోసం తెలంగాణ ఏర్పాటు చేసుకున్నామో, గడిచిన పదేండ్లలో ఆ ఆకాంక్ష నెరవేరలేదు. తెలంగాణ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం వల్ల సాధించిన తెలంగాణ ఒక కుటుంబ ప్రయోజనం కోసం కాదు.

పెద్ద పెద్ద ఉద్యోగాలను నియమించే పబ్లిక్ సర్వీస్ కమిషన్ చిన్న చిన్న హోదాల్లో ఉన్న వారిని నియమించడమే కాకుండా ఆ రోజు ప్రశ్నాపత్రాలు పల్లీబఠాణీలుగా జిరాక్స్ సెంటర్లలో లభించే విధంగా పోటీ పరీక్షలను అపహాస్యం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను యూపీఎస్సీ కన్నా ఉన్నతంగా ఉంచాలని కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. అది నచ్చని కొంతమంది కడుపుమంటతో చేయని ప్రయత్నాలు లేవు. ఉద్యోగాలను అమ్ముకున్నారని అపవాదు వేశారు. నేను, మంత్రివర్గ సహచరులం మంచి చేయాలన్న ఒక సంకల్పంతో పనిచేశాం. ఆరోపణలు చేసినప్పటికీ ఓపికతో దిగమింగుకున్నాం. డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సమయంలో కూడా అంత ఆందోళన చెందలేదు. కానీ గ్రూప్1 కోసం ఆందోళన చెందా. ఒక మంచి సంకల్పంతో పని చేసినపుడు లక్ష్యం ముందుండాలి తప్ప మరొకటి కాదు" అని ఉద్ఘాటించారు.

ఈ కొలువుల పండుగలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావు , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వాకిటి శ్రీహరి , ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిజ్ఞ చేయించారు.

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 27,(సిటీ టైమ్స్)**

*జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జి హెచ్ హెమ్ సి మహిళా అధికారులు, ఉద్యోగినులతో కలిసి వేడుకల్లో ఉత్సాహంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలు పాలుగొని బతుకమ్మ ఆడారు.వీరి తోపాటు పలువురు కార్పొరేటర్లు కూడ ఎంతో ఉత్సహంగా బతుకమ్మ వేడుకల్లో పాలుగోన్నారు. ఈసందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలు మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కొనియాడారు. మహిళా సంక్షేమానికి ట్రేడ్ మార్క్ గా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని వారు అన్నారు. తెలంగాణ మహిళల సాధికారత, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజా ప్రభుత్వానికి మహిళలు ఆశీస్సులు అందిస్తూ వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.





## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై ఎంక్వైరీ షెడ్యూల్ రిలీజ్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 29న (సోమవారం) ఉదయం 11 గంటలకు ఈ విచారణలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచారణ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విచారణ, మధ్యాహ్నం ఒంటి గంటకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విచారణ, మధ్యాహ్నం 3 గంటలకు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విచారణ ఉంటుంది.

అయితే అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఈ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్ దశలో న్యాయవాదులు కీలక వాదనలు వినిపించనున్నారు. అక్టోబర్ 1న (బుధవారం) మరోసారి అదే కేసులపై విచారణలు కొనసాగనున్నాయి. పిటిషనర్‌లు, ప్రతివాదుల తరపున న్యాయవాదులు ప్రత్యక్ష వాదనలు వినిపిస్తారు. స్పీకర్/చైర్మన్ ఆధ్వర్యంలో 10వ షెడ్యూల్ ప్రకారం విచారణ జరపనున్నారు.

**బీఆర్ఎస్ అడ్వకేట్స్ Vs పార్టీ మారిన ఎమ్మెల్యేల తరపు అడ్వకేట్స్**
**కల్వకుంట్ల సంజయ్ vs T. ప్రకాశ్ గౌడ్**
**చింత ప్రభాకర్ vs కేల యాదయ్య**
**చింత ప్రభాకర్ vs గుడెం మహిపాల్ రెడ్డి**
**పల్లా రాజేశ్వర్ రెడ్డి vs బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

## హైదరాబాద్ సీపీగా సజ్జనార్





**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను.. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది.

**విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్**
**ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు**
**స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు**
**ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి**
**ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్**
**పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర**
**గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్**
**మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్**
**విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్**
**హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు**
**హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్**
**సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్**
**ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ**
**నారాయణపేట ఎస్పీగా జి. వినీత్**
**ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ**
**ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్**
**రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్**
**వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్**
**మాదాపూర్ డీసీపీగా రితు రాజ్**
**సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా రవి గుప్తా**

## నిమ్స్ లో బతుకమ్మ వేడుకలు

**పంజాగుట్ట, సెప్టెంబర్ 27,(సిటీ టైమ్స్ ):**

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేడు నిమ్స్ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు ఆనందంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప గారు ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ పండుగ ప్రత్యేకను తెలియచేసారు. కార్యక్రమ నిర్వాహకులు రాధికా,డా. మార్తా రమేష్, కనక తార, రాజకుమార్, శ్రీనివాసులు, లక్ష్మి, తదితరులు బతుకమ్మ పండుగ ప్రత్యేక గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా డీన్ ప్రో. లిజా రాజశేఖర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, శాంతి, రమణమ్మ, శ్రీనివాస్ వైద్య విద్యార్థులు ఇతర సిబ్బంది మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో బతుకమ్మ పాటలు, దాండియా ఆట, పాటలతో సిబ్బంది పండుగను సందడి చేస్తూ, సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబిచారు.



## రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీని

# తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి





**- తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ**

**- బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్**

**పాలకుర్తి : ( సిటీ టైమ్స్).**

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమం లో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు . తొలిదశ ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు .1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన జలదృశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేదికగా మార్చారని, జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హర్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు .అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీది అని కొనియాడారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.బాపూజీ ఘనత ను భావితరాలకు తెలిసేలా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, | ఎనగందుల శ్రీనివాస్, రాపోలు రాంబాబు, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# చిత్తుచిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మ..





**- రంగురంగుల పూలతో బతుకమ్మలు**

**- అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు**

**- నాగారం కమిషనర్ భాస్కర్ రెడ్డి**

**నాగారం, సెప్టెంబర్ 27, (సిటీ టైమ్స్):**

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్ గాంధీ నగర్, రోడ్ నెం. 5 వద్ద బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. శనివారం నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ, పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, మేనేజర్ సురేష్ రెడ్డి,రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, ఎ. బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్‌లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది అందరూ మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని, ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో ఐక్యతను, సంతోషాన్ని పెంపొందిస్తాయని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాలనీ వాసులు, ముఖ్యంగా మహిళలు, ఈ సంబురాలను విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొనడాన్ని ఆయన అభినందించారు.

## జీహెచ్ఎంసీలోని పేదలకు

# త్వరలోనే తీపికబురు

**- అపార్ట్‌మెంట్ తరహాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం..!**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్ అమలవుతున్న సంగతి తెలిసిందే. అయితే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పలుచోట్ల ఈ స్కీమ్ అమలుపై ప్రభుత్వం గత కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. అపార్ట్‌మెంట్ తరహాలో ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని నిర్ణయించింది. ఇదే విషయంపై తాజాగా రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద త్వరలో ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. సీఎం ఆలోచనల మేరకు అపార్ట్‌మెంట్ తరహాలో ఇండ్లను అందించేలా తీయటి కబురు త్వరలోనే చెబుతామన్నారు.

జీహెచ్ఎంసీ పరిధిలోని కంటోన్మెంట్ నియోజకవర్గంలోగల రసూల్ పురలో 344 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే గణేష్ తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాల్లో 30 నుంచి 70 గజాలున్నా సరే స్థానికంగా నివసించే వారికి అపార్ట్‌మెంట్ తరహాలో ఇండ్లను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. నాటి ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారించారని మంత్రి పొంగులేటి విమర్శించారు. ఆనాడు ఏడాదికి లక్ష ఇండ్లు కట్టినా పదేళ్లలో పదిలక్షల ఇండ్లు పేదలకు వచ్చేవని అన్నారు. కానీ పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా సాగుతున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం... ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా తొలివిడతగా 4.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి సంకల్పించిందన్నారు. మరో మూడు విడతల్లో కూడా మంజూరు చేస్తామని దీనిలో భాగంగా జిహెచ్ఎంసీ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేసి నెలరోజులలోగా పేదలకు కానుకగా అందిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తాత ముత్తాతల నుంచి నివసిస్తున్నవారి భూములను ఫ్రీహోల్డ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున తగు సాయాన్ని అందిస్తామన్నారు. దీనికోసం ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలని మంత్రి పొంగులేటి కోరారు.

## ఉపరితల ఆవర్తన ప్రభావం.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్ష సూచన

**తెలంగాణ మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి ఉరుములతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో రానున్న రెండు, మూడు గంటల్లో 40కి.మీ కంటే తక్కువ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు ఆదిలాబాద్, హనుమకొండ, హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, కామారెడ్డి, కుమురంభీమ్ ఆసిఫాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్,**



**యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.**



## స్వరాష్ట్రం కోసం తన పదవిని సైతం త్యాగం చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

### దమ్మాయిగూడలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- కమిషనర్ ఎన్ వెంకట్ రెడ్డి**

**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 27, (సిటీ టైమ్స్):**

స్వాతంత్ర సమర యోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బివెంకట్ రెడ్డి, మేనేజర్ వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ రాం రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పోరుకు రంగం సిద్ధం...!




### ఇక ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం జీవో ఇవ్వటంతో... ఎన్నికల నిర్వహణకు లైన్ క్లియర్ అయింది. అంతేకాకుండా ఇవాళ రాష్ట్ర ఎన్నికల సంఘం పలు విభాగాల ఉన్నతాధికారులతో కీలక సమావేశం ఏర్పాటు చేసింది. ఫలితంగా ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ముందుగా షెడ్యూల్ ఇచ్చి ఆ తర్వాత నోటిఫికేషన్ విడుదల చేసే దిశగా కసరత్తు జరుగుతోంది. ముందుంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించే అవకాశమే ఎక్కువగా ఉంది. ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారు. షెడ్యూల్ విడుదలైతే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది.

ప్రస్తుత గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలున్నాయి. 5,982 మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), 585 జడ్పీటీసీ స్థానాలు ఉండగా... వీటన్నింటికి ఎన్నికలు జరగాల్సి ఉంది. మరోవైపు సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయం దగ్గర పడటంతో ప్రభుత్వం ఎలా ముందు కెళ్లబోతుందనేది కూడా ఆసక్తికరంగా మారింది. హైకోర్టు నిర్దేశించిన సమయంలోపే నోటిఫికేషన్ విడుదల చేసి... ఎన్నికల నిర్వహణకు అన్ని సిద్ధం చేసే అవకాశం ఉంది. అయితే కోర్టును మరికొంత సమయం గడువు కోరి... ఆలోపు ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలని సర్కార్ భావిస్తోంది.

ఈసీ సిద్ధం...!

ఇక స్థానిక ఎన్నికల విషయంలో ఎన్నికల సంఘం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. సిబ్బంది శిక్షణ, ఎన్నికల నిర్వహణ విషయంలో పక్కా ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇదే విషయంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షలు కూడా చేస్తోంది. ఇందులో భాగంగానే... రాష్ట్ర ఎన్నికల సంఘం ఇవాళ స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ , జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్ తదితర శాఖల ఉన్నతాధికారులు హాజరవుతున్నారు.

ఈ సమావేశంలో రాష్ట్రంలోని వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, స్ట్రాంగ్ రూంలు, ఎన్నికల సిబ్బంది వివరాలను అధికారులు తెలియజేయనున్నారు. దీని ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూల్‌పై నిర్ణయం తీసుకోనుంది.

రాష్ట్రంలోని గ్రామపంచాయతీల్లోని సర్పంచ్ లో పదవీ కాలం గతేడాది జనవరి 31వతో ముగిసింది. ఆ తర్వాత నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. 2024 జూన్ మాసంలోనే ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీ కాలం కూడా ముగిసింది. ఈ స్థానాలకు కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. పదవీకాలం ముగిసిన తర్వాత వెంటనే నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ... ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికలు రావడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆ తర్వాత కుల గణన కార్యక్రమం చేపట్టడంతో ఆలస్యమైంది.

## హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. ‘‘గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించాం. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది’’ అని సీఎం అన్నారు.

**తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం: భట్టి విక్రమార్క**

ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.‘‘ తెలంగాణ అద్భుతమైన రాష్ట్రం. రెండు జీవనదుల మధ్య ఉన్న దక్కన్ పీఠభూమి. గలగలపారే జీవనదులు, ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ సుందర దృశ్యాలతో కూడిన అటవీ ప్రాంతం. పర్యాటకులకు తెలంగాణ పరిసర ప్రాంతాలు స్వర్గసీమ లాంటివి. పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్న రాష్ట్రమిది.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**